సాక్షి

Sakshi

[www.website.com] P.N. 15 Hyderabad 21-Nov-18

# డిసెంబర్‌లో 'ఉన్ముక్త్' ఫెస్ట్

పంజగుట్ట: కేడబ్ల్యూసీ సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం డిసెంబర్ 15, 16 తేదీల్లో మాదాపూర్‌లోని హైటెక్స్‌లో 'ఉన్ముక్త్' పేరుతో ఫెస్టివల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం మెర్క్యూర్ హోటల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఫెస్టివల్ ఫౌండర్ మోనిమితా సర్కార్ తెలిపారు. ఇందులో ఆరోగ్య, గృహ, ఆరిక, న్యాయ, సాంకేతిక, లైఫ్‌స్టైల్ ఇలా సీనియర్లకు అవసరమైన విభిన్న రంగాలు, సేవలు, ఉత్పత్తుల గురించి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో గార్డియన్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ సీఈఓ అసీమ్ సేన్ గుప్తా, సీనియారిటీ సంస్థ బ్రాండ్ మేనేజర్ అమేయా, నోబుల్ హైజీన్ సంస్థ బ్రాండ్ మేనేజర్ భవ్యారాయ్, అపోల హాస్పిటల్స్ కో–ఆర్డినేటర్ డా.రత్నారావ్, విజయలక్ష్మీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

